నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 4, ఏప్రిల్ 2026
పేజీలు:4




# నాణ్యమైన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ ఒరుగంటి సైదులు)-ఏప్రిల్ 3:

తొర్రూరు వంటి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న కార్పొరేట్‌తో పాటు, నాణ్యమైన వైద్య సేవలను సద్వినియోగం తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులోని నూతనంగా శ్రీ సూర్య ఆర్థోపెడిక్ అండ్ జనరల్ హాస్పిటల్‌ను వైద్యులు డాక్టర్ కె.సంతోష్, డాక్టర్ ఎ.అశ్వితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ కేంద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, తొర్రూరు డివిజన్‌లోని వివిధ మండలాల చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలను సద్వినియం చేసుకోవాలని కోరారు.

పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ఈ హాస్పిటల్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇరెంట్టి సాయిక్రిష్ణ, 1,10వ వార్డు కౌన్సిలర్లు బుసాని జయమ్మ ఉప్ప లయ్య, ముద్దసాని సురేష్, కాంగ్రెస్ నాయకులు అను మాండ్ల నరేందర్ రెడ్డి, తాల్లపల్లి బిక్షం గౌడ్, తూర్పాటి రాంబాబు, సట్ల చంటి పాల్గొన్నారు.

# కల్వకుర్తి పట్టణాధ్యక్షులుగా పుస్తకాల రాహుల్



కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 03:

కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా పుస్తకాల రాహుల్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులుగా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు వహించి కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక ఉద్యమాలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వివాద రహితుడిగా, కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా గుర్తింపు తెచ్చుకున్న పుస్తకాల రాహుల్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే

- చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు






కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 03:

ఏసుక్రీస్తును శిలువ వేసిన రోజులు గుర్తు చేసుకుంటూ గుడ్ ఫ్రైడే ను కల్వకుర్తి లో చర్చిలలో ఘనంగా నిర్వహించారు.. క్రైస్తవులు క్రీస్తు మరణాన్ని స్మరించుకుం టూ 40 రోజులుగా ఉపవాస దీక్షలు శుక్రవారంతో ముగిశాయి, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల వరకు క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ స్థానిక ఎంబి చర్చి లో ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ జేబీ రాజు, జ్యోతి పాస్టమ్మ, చర్చి చైర్మన్ జోహాన్న విల్సన్, సెక్రటరీ రామస్వామి, జాయింట్ సెక్రెటరీ జగదీష్, సురేష్ బాబు, ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలను సందర్భంగా ధ్యానించారు. ఏసుక్రీస్తు మానవాళిపై చూపించిన ప్రేమ ఎంతో గొప్పదని విశ్వ మానవాళి శ్రేయస్సు కోసం ప్రాణాన్ని త్యాగం చేశాడని తెలిపారు. అనంతరం ప్రత్యేకతలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ స్టీవెన్ సన్, ఇంజమూరి రాజు, విజయ్ కుమార్, బొల్లె రాజు, యూత్ చైర్మన్ నేరటి రవి, వైస్ చైర్మన్ జ్యోతి ప్రసాద్, సెక్రటరీ ఆనంద్, చింటూ, జాయ్, చర్చి సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# సలేశ్వరం జాతరను మరో రెండు రోజులు పొడగించాలి

## మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 03 :** అమరనాథ్ యాత్రగా పిలువ బడే అత్యంత మహిమాన్విత క్షేత్రమైన మరో అమరనాథ్ యాత్రగా పిలవబడే సలేశ్వరం జాతరను మరో రెండు రోజులు పొడగించాలని జిల్లెల్ల మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు,తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారి దర్శణార్థం వస్తుంటారని అన్నారు.. భక్తుల రద్దీ ఎక్కువ కావడం, రోజులు తక్కువ ఉండడంతో స్వామివారిని దర్శంచుకోలేక, వెనుదిరుగుతు న్నారన్నారు. మూగజీవాలకు, పర్యావరణ ప్రకృతికి విఘాతం కలుగకుండ అందరు భక్తులు దర్శించుకునేలా చూ డాలని, అలాగే ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి వచ్చిన భక్తులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం బాదకరమని, గతంలో కూడా శ్రీశైలం పుణ్యక్షేత్రంలో, కేరళలోని అయ్యప్పస్వామి క్షేత్రంలో భక్తులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం బాధాకరమన్నారు. భక్తులకు సరైన వసతులు కల్పించి, వారికి ఇబ్బందులు కలుగకుండ అద్యాత్మికతను అందించే బాధ్యత ప్రభుత్వాని దేనని, భక్తులు కంట్రోల్ కావడం లేదని లాఠీచార్చి చేయడం ఎంటని ప్రశ్నించారు. గతంలో ఈ యాత్ర 9 రోజులు, ఆ తర్వాత 5 రోజులు, ఇప్పుడు 3 రోజులకు కుదించడం భక్తుల మనోభావాలకు ఇబ్బందులు కలిగించడమేనని అన్నారు. అలాగే ఫారెస్టు అధికారులు ఒక్కొ వాహనం నుండి 500 రూపాయలు టోల్ ఫీజు వసూళ్లు చేశారని, భక్తుల దగ్గర ఒక్కొక్కరికి 30 రూపాయలు వసూలు చేశారని, కానీ సౌకార్యాలు మాత్రం గతంలో మాదిరిగానే ఉన్నాయని. అభివృద్ధి లేదన్నారు. ఆలయాల దగ్గర భక్తుల మనోభావాలకు ఇబ్బం దులు కలిగిస్తే చూస్తు ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని సలేశ్వరం జతరను మరో రెండు రోజులు పొడిగించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆయన పత్రిక ముఖంగా కోరారు.

# నిర్మాణ రంగంపై యుద్ధ భారం!

### రంగులు, సిమెంట్, స్టీల్ వస్తువుల ధరల్లో పెరుగుదల

### 30 శాతం దాకా పెరిగిన టైల్స్, శానిటరీ వేర్ రేట్లు

### యూపీవీసీ ధరలపైనా ప్రభావం

### మూతపడిన మోర్బి సిరామిక్ పరిశ్రమ

### పెరిగిపోయిన గృహ నిర్మాణ బడ్జెట్

**హైదరాబాద్, ఏప్రిల్ 3 నేటి ఫోకస్ న్యూస్:** పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ ప్రభావం క్రమంగా అన్ని రంగాలకు విస్తరిస్తోంది. ముడి చమురు, సహజ వాయువు సరఫరాలో ఏర్పడిన అంతరాయం నిర్మాణ రంగాన్ని కూడా కుదేలు చేస్తోంది. గృహ నిర్మాణ సామగ్రి ధరలు ఒక్కసారిగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా రంగులు, స్టీల్, సిమెంట్, ప్లాస్టిక్, శానిటరీ వేర్, టైల్స్ తదితర వస్తువుల ధరలు పది రోజుల వ్యవధిలోనే 20 నుంచి 50 శాతం మేర పెరిగిపోయాయి. దీంతో నిర్మాణ వ్యయం అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయి గృహ నిర్మాణదారులు, బిల్డర్లు హడలెత్తిపోతున్నారు. కాగా, ముడి చమురు సరఫరాలో అంతరాయం రంగుల పరిశ్రమను తీవ్రంగా ప్రభావితం చేసింది. రంగుల తయారీకి వినియోగించే ముడిసరుకుల్లో ముడి చమురు అత్యంత ముఖ్యమైనది కావడమే ఇందుకు కారణం. గల్ఫ్ దేశాల నుంచి చమురు సరఫరా తగ్గడంతో రంగుల తయారీ భారంగా మారిందని ఆ రంగానికి చెందిన వారు వాపోతున్నారు. రంగు గోడకు అతుక్కుపోయేలా చేయడంలో బైండర్లు(రిజిన్స్) అత్యంత ముఖ్యమైనవి. యాక్రిలిక్, ఎపోక్సి, పాలీయురేతిన్ వంటి రసాయనాలతో ఈ బైండర్లను తయారు చేస్తారు. రంగునిచ్చే పదార్థంలో కీలకమైనది పిగ్మెంట్.. ఇందులో టైటానియం డయాక్సైడ్. తెలుపు రంగు కోసం వాడే అత్యంత ముఖ్యమైన రసాయనం. అలాగే, ఐరన్ ఆక్సైడ్‌ను ఎరుపు, పసుపు, గోధుమ రంగుల కోసం వినియోగిస్తారు. జింక్ ఆక్సైడ్.. రంగు పాడవకుండా వాడతారు. తయారైన రంగులు ద్రవ రూపంలో ఉండేందుకు వాడే సాల్వెంట్‌లను గల్ఫ్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటారు. గోడలకు బూజు పట్టకుండా చేసే యాంటీ ఫంగల్ ఏజెంట్స్, గోడకు వేసిన రంగు త్వరగా ఆరిపోయేలా చేసే డ్రైయర్స్, రంగు చిక్కదనం కోసం వాడే థిక్‌నర్స్ వంటి వాటిల్లో పెట్రోలియం అనుబంధ రసాయనాల నుంచి తయారు చేసేవి 70 శాతం ఉన్నాయి. ఆయా రసాయనాల ధరలు పెరగడంతో రంగుల ధరలను కూడా పెంచేస్తున్నారు. మినరల్ టర్పెటన్ ఆయిల్ లీటరు గతంలో రూ.90 ఉంటే ప్రస్తుతం రూ.135 వరకు విక్రయిస్తున్నారు. సాధారణంగా వినియోగించే రంగుల ధరలు కూడా 15 నుంచి 20 శాతం దాకా పెరిగాయి. ఇక, ప్లంబింగ్‌కు సంబంధించి పీవీసీ పైపులు, ఇతరత్రా వస్తువుల ధరలు కూడా 30 శాతం దాకా పెరిగాయి.

**యూపీవీసీ ధరలపైనా ప్రభావం**

యూపీవీసీ ధరలు కూడా 10 శాతం దాకా పెరిగాయి. పెట్రోలియం ఉత్పత్తుల నుంచే వచ్చే పీవీసీ రెసిన్‌ను యూపీవీసీ తయారీకి ముడిసరుకుగా ఉపయోగిస్తారు. యుద్ధం వల్ల అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయి. ఫలితంగా రెసిన్ ధరలు కూడా పెరిగాయని తయారీదారులు చెబుతున్నారు. ఇక, దేశ అవసరాలకు కావాల్సిన పీవీసీ కోసం ఎక్కువగా ఇతర దేశాల మీద ఆధారపడే పరిస్థితి ఉందని, దీంతో దిగుమతి చేసుకునే యూపీవీసీ కిటికీలు, తలుపులు వంటి వాటి ధరలను కూడా పెంచారని విక్రేతలు చెబుతున్నారు. విండో ఫ్రేమ్ కోసం వినియోగించే అల్యూమినియం, గ్లాస్ ప్యానల్స్ ధరలు కూడా పెరిగాయి. కాగా, రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కువగా ఉండే హైదరాబాద్ లాంటి చోట్ల ఈ ధరల పెరుగుదల వల్ల ప్రాజెక్టు బడ్జెట్ 10 నుంచి 15 శాతం వరకు పెరిగినట్లు బిల్డర్లు వాపోతున్నారు.

**బోసిపోయిన మోర్బి**

భారతదేశ సిరామిక్ రాజధాని అయిన గుజరాత్‌లోని మోర్బి పారిశ్రామిక నగరం పశ్చిమాసియాలోని పరిస్థితుల వల్ల కొద్ది రోజులుగా వెలవెలబోతోంది. దేశ వ్యాప్తంగా వినియోగించే సిరామిక్ ఉత్పత్తుల్లో 90 శాతం మోర్బిలోని పరిశ్రమల్లోనే తయారవుతాయి. మోర్బిలో ఉత్పత్తయ్యే టైల్స్ 150 దేశాలకు ఎగుమతి అవుతాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ మోర్బి టైల్స్ అమ్మకాలే అధికంగా ఉంటాయి. చైనా తర్వాత రెండో అతిపెద్ద సిరామిక్ క్లస్టర్ మోర్బిలోనే ఉంది. వీటితోపాటు గడియారాల తయారీకి ఈ ప్రాంతం ప్రసిద్ధి. టైల్స్ ప్యాకేజీకి అవసరమైన కోరగేటెడ్ బాక్సుల తయారీ పరిశ్రమలు అధికంగానే ఉన్నాయి. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత వల్ల సిరామిక్ పరిశ్రమ ప్రస్తుతం సంక్షోభంలో పడిపోయింది. 800కుపైగా సిరామిక్ పరిశ్రమలు ఉన్న మోర్బిలో టైల్స్ తయారీకి అవసరమైన సహజ వాయువు లభ్యం కాకపోవడంతో సుమారు 450కిపైగా పరిశ్రమలు మూతపడ్డాయి. హోర్మోజ్ జలసంధి వద్ద నెలకొన్న ఉద్రిక్తతల వల్ల ప్రొపేన్ గ్యాస్ సరఫరా నిలిచిపోయింది. దీంతో మోర్బిలో ప్రొపేన్ గ్యాస్‌పై ఆధారపడిన 250కి పైగా పరిశ్రమలు మూతపడ్డాయి. మోర్బిలోని పరిశ్రమల్లో రోజుకు సగటున 55 లక్షల క్యూబిక్ మీటర్ల ప్రొపేన్ గ్యాస్‌ను వినియోగిస్తారు.

సుమారు 500 యూనిట్లు దీనిపై ఆధారపడి పని చేస్తాయి. పైపులైన్ ద్వారా వచ్చే సహజవాయువు రోజూ సుమారు 25 లక్షల క్యూబిక్ మీటర్ల వినియోగం ఉంటుంది. పరిశ్రమ సజావుగా సాగాలంటే రోజుకు సుమారు 80 లక్షల క్యూబిక్ మీటర్ల గ్యాస్ అవసరమని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. పరిస్థితి తీవ్రతను అధిగమించేందుకు మోర్బి సిరామిక్ తయారీదారుల సంఘం ఏప్రిల్ 15 వరకు పరిశ్రమలను మూసివేయాలని నిర్ణయించింది. మోర్బిలోని సిరామిక్ పరిశ్రమపై ఆధారపడి ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు పది లక్షల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. వీరిలో 70 శాతం మంది బిహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన వారే ఉంటారు. ప్రస్తుతం పనులు లేకపోవడంతో ఆయా కార్మికులంతా స్వగ్రామాలకు వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లోనూ సిరామిక్ వ్యాపారులు, డీలర్లు ఇప్పటికే తమ వద్ద ఉన్న స్టాక్ ధరలు పెంచి విక్రయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**స్టీల్ నుంచి సిమెంట్ వరకు..**

నిర్మాణ రంగంలో కీలకమైన స్టీల్ ధరలు టన్నుకు 18 శాతం దాకా పెరిగాయి. కొన్ని బ్రాండెడ్ స్టీల్ సంస్థలు టన్ను ధరను 25 శాతం దాకా పెంచాయనే ప్రచారం జరుగుతోంది. ఇక, సిమెంట్ ధరలు బస్తాకు రూ.50 వరకు పెంచారు. మరోపక్క, టైల్స్, శానిటరీ వేర్స్ తయారీకి వాడే ప్రొపేన్ గ్యాస్ సరఫరా తగ్గడంతో శానిటరీ వేర్ ధరలు రకాన్ని బట్టి 8 నుంచి 12 శాతం వరకు పెరిగాయని చెబుతున్నారు. సిమెంట్‌తోపాటు ఇసుక, ఇటుక ధరలు కూడా పెంచారు. వాహనాలకు డీజిల్, పెట్రోల్ దొరకడం లేదనే సాకుతో రవాణాచార్జీల రూపంలో అదనపు భారాన్ని మోపుతున్నారు. మొన్నటి వరకు రూ.8 ఉన్న ఇటుక ప్రస్తుతం రూ.10 నుంచి రూ.12 దాకా విక్రయిస్తున్నారని చెబుతున్నారు.



# ఎర్రగుంట హిందూ స్మశాన వాటిక నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా శ్రీమూర్తి నాగరాజు

**నాచారం, ఏప్రిల్ 3 (నేటి ఫోకస్ న్యూస్):** నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రగుంట హిందూ స్మశాన వాటికకు నూతన కమిటీని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలు ఎర్రగుంట బస్తీ పెద్దలు, పూర్వ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజల సమక్షంలో నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా శ్రీమూర్తి నాగరాజు ఎన్నిక కాగా, ప్రధాన కార్యదర్శిగా కార్తీక్ ఎడ్ల, కోశాధికారిగా కొమ్మగళ్ళ ప్రవీణ్ కుమార్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఐలేని మహేష్, జంగం నర్సింగరావు, బొడ్డు శివకుమార్, ఎం. విష్ణు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా బండెల మనోజ్ కుమార్, సిహెచ్ బాలరాజు, కర్రే హరిబాబు, పెరిక నాగరాజు బాధ్యతలు స్వీకరించారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా శారద తాడెం ఎంపికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జంగం పరశురాం, సిహెచ్ బిక్షపతి, ఎం. పూర్ణచంద్రరావు, ఐలేని రాకేష్, కే. శ్రావణ్, జవాజి హరీష్, మనీ, సందీప్ కొలిపాక ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు స్మశాన వాటిక అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 3**



దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన మన్నూరు మణికంఠ తన కుటుంబ సభ్యులతో కలిసి మహబూబాద్ జిల్లా పెద్ద వంగర మండలంలోని వడ్డ కొత్తపల్లి గ్రామంలో జరిగే దుర్గమ్మ వేడుకకు తమ బంధువులతో ఇంటికి వచ్చారు. బంధువుల ఇంట్లో తాగునీరు లేకపోవడంతో తన మామతో కలిసి నీరు తెచ్చేందుకు పెద్దవంగర ఎక్స్ రోడ్డు వద్దనున్న వాటర్ ప్లాంట్ కు బైక్ పై బయలుదేరారు ఈ క్రమంలో వడ్డకొత్తపల్లి గ్రామ శివారు దుర్గమ్మ గుడి వద్దకు చేరుకుంటున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారు వీరు బైకును ఢీకొట్టింది ఈ ప్రమాదంలో బైక్ పై వస్తున్న మణికంఠకు తొంటికి బలంగా తాకడంతో విరిగింది గమనించిన స్థానికులు 108 కు సమాచారం అందించారు ఈఎంటి రఘు సంఘటన స్థలానికి చేరుకొని హైలెట్ రమేష్ సాయంతో తొర్రూర్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.